నేడు యథావిధిగా
ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

- డిఇఒ శివ ప్రకాష్ రెడ్డి

ముఖా ముఖి..

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఉపాధ్యాయులకు, విద్యార్థులందరికీ అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి యు. శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలల్లో వసతులు, విద్యాసామగ్రి పంపిణీ, బోధన వంటి విషయాలపై ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.

జిల్లాలో డిప్యూటీ డిఇఒ, ఎంఇఒ, ఉపాధ్యాయుల వివరాలు తెలపండి?

జిల్లాలో డిప్యూటీ డిఇఒలు రాయచోటి, మదనపల్లె ప్రాంతాలలో ఉన్నారు. మండల విద్యాశాఖ అధికారులు జిల్లాలోని 30 మండలాల్లో మొత్తం 58 మంది ఉన్నారు. 7,829 మంది ఉపాధ్యాయులున్నారు.

జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల వివరాలు తెలపండి ?

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ 2,210 పాఠశాలలున్నాయి. 1,48,969 విద్యార్థులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 545 ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి. 93,903 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 197, యు పి 132, హై స్కూల్ 216 పాఠశాలలున్నాయి.

ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పూర్తిస్థాయిలో అందాయా?

ఈ ఏడాదిలో పాఠ్యపుస్తకాలు జిల్లా వ్యాప్తంగా పాఠ్య పుస్తకాలు, కిట్లు దాదాపు అందరికీ అందజేశాం. . తల్లికి వందనం విద్యార్థులకు వర్తించాలంటే ప్రతి రోజు పాఠశాలకు రావాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థి హాజరు శాతం 75 శాతంకు తగ్గకుండా ఉండాలి.

విద్యార్థులకు సలహాలు, సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా ?

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి. ఉపాధ్యాయుల సూచనలు పాటించి అన్ని పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఎప్పటికప్పుడూ పాఠ్యాంశాలను చదువుకోవాలి.పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండేలాగా చూసుకోవాలి.

బస్సు, లారీ ఢీ : కండక్టర్ మృతి

- 20 మంది ప్రయాణికులకు గాయాలు

ప్రజాశక్తి - నందలూరు

కడప - చెన్నై జాతీయ రహదారిలోని నందలూరు ఆల్విన్ కర్మాగారం సమీపంలో బస్సు, లారీ ఢీకొన్న సంఘటనలో కండక్టర్ మృతి చెందారు. మరో 20 మంది ప్రయాణికులకు గాయా లయ్యాయి. వివరాలు.. తిరుపతి నుంచిబ జమ్మలమడుగుకు బస్సు బయలు దేరింది. బస్సు నందలూరు ఆల్విన్ కర్మాగారం వద్దకు రాగానే స్టీల్ రోల్ లోడ్‌తో తాడిపత్రి జిల్లా జింథాల్ నుంచి చెన్నైకి వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ తారక రాముడు (40) మీద స్టీల్ రోల్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులోని 20 మంది ప్రమాణికులకు గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ మల్లెల ధనుంజయలారీలో, బస్సు డ్రైవర్ రాజు బస్సులో ఇరుక్కు పోయారు. బస్సులో ఉన్న ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా, మరో 14 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని కడప, రాజంపేట ప్రభుత్వ ఆసు పత్రులకు తరలించారు. ఇరుక్కుపోయిన వారిని పోలీసులు, స్థానికులు జెసిబిల సహాయంతో వెలికి తీశారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి స్థానిక ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ ప్రమాదంతో కడప చెన్నై రహదారిలో రెండు గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, స్థానికులు, ఫైర్ ఇంజన్ సిబ్బంది ఎంతో కష్టపడి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తరలించారు. కాగా మృతిచెందిన కండక్టర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. వారిలో పెద్ద కుమార్తెకు వివాహమైంది. చిన్న కుమార్తె సిబిఐలో ఎస్ఐగా పనిచేస్తున్నారు. మరో కుమార్తె డిగ్రీ చదువు తున్నారు.

ప్రమాదంలో మృతి చెందిన బస్ కండక్టర్ తారక రాముడు

ప్రమాదంలో ఇరుక్కున్న బస్సు, లారీ

జిపిఎస్ రాజపత్రం రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే దానికి విరు ద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలుకు పూనుకోగా ఉపాధ్యాయుల పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా జిఒను విడు దల చేయలేదని, బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజ పత్రం విడుదల చేయడం దుర్మార్గమని, వెంటనే జిపిఎస్ రాజపత్రం రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పేర్కొన్నారు. యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్.జాబిర్, కడప జిల్లా అధ్యక్షులు ఎం.విజయ్‌కుమార్‌లు రాజంపేట డిఇఒ క్యాంపు కార్యాలయంలో జిపిఎస్ రాజపత్రాలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యు టిఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరికీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసపుచ్చడమేనని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ్య పత్రాన్ని రద్దుచేసి తక్షణం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను తక్షణం అమలు చేసి 2003 డిఎస్‌సి ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.చంగల్‌రాజు, జిల్లా కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.రమణయ్య, రాజంపేట మండలాధ్యక్షులు జి.నాగేంద్ర, శివకుమార్, రఫీ, రమేష్, ఉదయ్, భాస్కర్, మురళి, విశ్వనాథ్ పాల్గొన్నారు.

రాజపత్రం ప్రతులను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఇంద్రజాల పోటీల్లో
ఫ్యూచర్ మైండ్స్ విద్యార్థులకు బహుమతులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గుంటూరులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఇంద్రజాల పోటీలలో ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు అశేష ప్రతిభ చూపి జూనియర్ విభాగంలో రెండవ బహుమతి యస్.అబ్దుల్లా, మూడవ బహుమతి సి.యస్వంత్‌లు సాధించారని పాఠశాల కరెస్పాండంట్ నంద కిషోర్ తెలిపారు. తమ పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు పాల్గొనగా మిగిలిన 9 మంది విద్యార్థులు అశేష ప్రతిభ చూపి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ జడ్జిలు మాట్లాడుతూ పాఠశాలలో ఈ విధంగా శిక్షణ అందించి పోటీలకు తీసుకువస్తున్న ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల యాజమాన్యం నంద కిషోర్ , శిక్షకులు జాదురత్న అవార్డు గ్రహీత యు.పి రాయుడు అభినందనీ యులని కొనియాడారు. ముఖ్యంగా జూనియర్ విభా గంలో ఇంత చిన్న వయసు కలిగిన వారు పెద్ద వారితో పోటీ పడడం స్ఫూర్తినిచ్చినదని తెలిపారు. నంద కిషోర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యు.పి రాయుడుకు ప్రయి వేట్ స్కూల్స్ అసోసియేషన్ ద్వారా ప్రోత్సాహం అందించి ఇటువంటి పోటీలు రాజంపేటలో నిర్వహిస్తామని తెలిపారు. వై.జ్యో తిష్, మహమ్మద్ ఇబ్రా హీం చక్కటి ప్రతిభ కనబరిచారని., లతీశ్వర్, ఫుజైల్, మేధాన్ష్, రైయాన్, ఫైజాన్, హేమంత్, యాకూబ్ పోటీలలో పాల్గొన్నాని తెలిపారు.

కేన్సర్ బాధితుల కోసం 50 మంది కేశాలు దానం

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లికు చెందిన విగ్లో బ్యూటీ పార్లర్ విజయలక్ష్మీ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి కేన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం, ఫుడ్ బ్యాంక్స్, శానిటరి ప్యాడ్ బ్యాంక్స్, బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతోపాటు కేన్సర్ భాదితులకు మానసికంగా తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్‌మైండ్స్ హెయిర్ డోనేషన్ చేపట్టిందని సంస్థ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్దిఖ్ తెలిపారు. 50 మంది మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనసస్సును చాటుకుంటున్నారని అన్నారు. కేశాలు దానానికి వచ్చే వారికి హెయిర్ కట్ చేసి ఉచిత సేవలు అందిస్తూనే విజయలక్ష్మీ కేశాలు దానం ఆదర్శయప్రాయమని కితాబునిచ్చారు. కేన్సర్ బాధితులకు ఏదో ఒక రూపంలో సాయం చేయడం అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం విజయ లక్ష్మీకి ప్రశంసాపత్రం,పూల మొక్కను అందించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్, కిరణ్, వర్ధన్ పాల్గొన్నారు.

దళితుడిపై దాష్టీకం

- పెత్తందారుడి అరుగుపై కూర్చున్నందుకు..
- కర్రతో చితకబాది, సల సల కాగే నూనె పోసి..
- జిజిహెచ్‌లో చావు బతుకుల మధ్య పోరాటం
- ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరులో ఘటన
- హత్యా నేరం కేసు నమోదు చేయాలి : సిపిఎం

చికిత్స పొందుతున్న కదిరి ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/ ఒంటిమిట్ట/కడప అర్బన్

జిల్లాలో ఓ దళితునిపై పెత్తందారు దాష్టీకం ఆలస్యంగా వెలుగు చూసింది. కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరుకు చెందిన కదిరి ప్రభాకర్ గంగపేరూరుకు చెందిన సమీప బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా ఉన్నఫళంగా కళ్లు తిరగడంతో పెన్నపేరూరుకు చెందిన చిన్నప్పగారి గజ్జెల వెంకటసుబ్బారెడ్డి ఇంటి అరుగుపై సొమ్మసిల్లిపోయాడు. దీనిపై ఆగ్రహించిన పెత్తం దారు 'మా ఇంటి అరుగుపై పడుకుంటావా' అంటూ కర్రతో చితక బాది, తన దుకాణంలోని సలసల కాగే నూనెను ఒంటిపై పోసిన అమానవీయ ఘటన చోటుచేసుకుంది. అనంతరం భర్తను ఇంటికి తీసుకొచ్చేందుకు వెళ్లిన భార్యను సైతం పెత్తందారు భార్య, తల్లి పరుష పద జాలంతో, కులం పేరుతో దూషించిన ఘటన మూడ్రోజుల కింద చోటు చేసుకుంది. కదిరి ప్రభాకర్ ఒళ్లంతా తీవ్రంగా కాలిన నేపథ్యంలో భార్య సహాయంతో ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధ రాత్రి నుంచి బొబ్బలు పెరగడం, గుండెలో దడదడ, ఒళ్లంతా మంటలు రావడం వంటి లక్షణాలతో తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో భార్య గమనించి జిల్లా సర్వజనాస్పత్రిలో చేర్చింది. ఈమేరకు వైద్య చికిత్స తీసుకుంటున్నారు. శరీరంలోని గుండెలు మొదలు కుని పొట్ట, పురుషాంగాలు తీవ్రంగా కాలిపోవడంతో చావు బతుకుల మధ్య పోరాడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఎక్కడికైనా తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తుండడం ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి దాపు రించింది. ఇటువంటి చిన్నపాటి ఘటనకు పెత్తందారు ఇంతటి తీవ్ర ంగా స్పందించడం వెనుక గల కారణామిటో అంతుబట్టడం లేదు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి అనుకూలంగా బాధితుని కుటుంబం ఓటేయలేదనే కోపంతో ఇలా చేశారేమోనని సందేహాలు వ్యక్తమవుతుండడం గమనార్హం.

మమ్మల్ని బతకనీయండయ్యా!

కాయకష్టం చేసుకుని బతికే మమ్మల్ని బత కనీయండయ్యా. శుక్రవారం ఉదయం నుంచి భోజనం చేయకపోవడంతో సాయంత్రం ఏడు గంటల సమయంలో సొమ్మసిల్లిన నేరానికి ఇంతటి శిక్ష వేయడం అమానుషం. గంగపేరూరులో తమ సమీప బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా కళ్లు తిరగడం వల్ల పెత్తందారుని అరుగు మీద పడుకున్న నేరానికి మానవత్వం లేకుండా ఇంత కఠినంగా శిక్షించడమేమిటి. ప్రస్తుతం ఆయన పరిస్థితి సీరియస్‌గా ఉందని, మెరుగైన వైద్యం కోసం ఎక్కడైనా తీసుకె ళ్లాలనే వైద్యుల సిఫారసుల నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది.

-కదిరి జయమ్మ, బాధితుని భార్య, పెన్నపేరూరు.

మా నాన్నను బతికించండి!

ఒళ్లంతా తీవ్రంగా కాలిన గాయాలతో బాధపడుతున్న మా నాన్నను కాపాడండి. అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా కళ్లుతిరిగి సొమ్మసిల్లిన నేపథ్యంలో పెత్తందారుని ఇంటి అరుగుపై పడుకుంటే ఇంత తీవ్రంగా స్పందించడాన్ని గమనిస్తే కక్ష సాధింపును తలపి స్తోంది. నిద్ర లేపడం మొదలుకుని కాయకష్టం చేసుకుని బతికే తమ నాన్నపై విచక్షణా రహితంగా చలచల కాగే నూనేతో దాడి చేయడం విస్మయాన్ని కలిగిస్తోంది.

-కదిరి సునీల్, బాధితుని కుమారుడు,పెన్నపేరూరు.

హత్యానేరం కింద కేసు నమోదు చేయాలి : సిపిఎం

ఘటనపై మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి చంద్రశేఖర్

దళితునిపై అ రాచకపు, హేయమైన దాడికి పాల్పడిన ఒంటి మిట్ట మండలం పెన్నపే రూరు పెత్తందారు గజ్జెల వెంకట సుబ్బారెడ్డిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యా హ్నం జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు కదిరి ప్రభాకర్‌ను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో బాధిత కుటుంబం వైసిపికి ఓటేయలేదనే కోపాన్ని మనసులో పెట్టుకుని దాడికి పాల్పడినట్లు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి జోక్యం చేసుకుని, బాధితునికి మెరుగైన వైద్య సేవలు అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో ఇటువంటి హేయమైన దాడులకు పాల్పడే వారికి మరుపురాని గుర్తు ఉండేలా నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో జిల్లాలోని దళిత సెక్షన్లలను సమీకరించి కలెక్టరేట్ ఎదుట ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఇటువంటి అమానవీయ సంఘటన చోటుచేసుకుని సుమారు మూడ్రోజులు అవుతున్నప్పటికీ పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకో కపోవడమేమిటని ఆక్షేపించారు. సమావేశంలో ఆయన వెంట సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, మండల నాయకులు కోనేటి నరసయ్య సహా పలువురు నాయకులు, బాధితుని బంధువులు ఉన్నారు.

గజ్జల వెంకట సుబ్బారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

దళితుడిపై కాగిన నూనె పోసిన గజ్జల వెంకట సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నమయ్య జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కన్వీనర్ పెంచలయ్య, అధ్యక్షులు డిసి వెంకటయ్య ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలం పెన్నా పేరూరు గ్రామంలో కుల అహంకారంతో దళితుడైన కదిరి ప్రభాకర్ అనే వ్యక్తి పైన వేడి వేడి నూనె పోయడం బాధాకరమన్నారు. సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కళ్ళు తిరుగుతున్నాయని అరుగు మీద కూర్చున్నందుకు అహంకారం తలకెక్కిన గజ్జల వెంకటసుబ్బారెడ్డి కర్రతో కొట్టి తన ఇంట్లో పెనం మీద కాగుతున్న నూనె పోయడం అమానుష చర్య అన్నారు. గాయాల పాలైన కదిరి ప్రభాకర్ కు ప్రభుత్వం మెరుగైన వైద్యం చేయించాలని ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలని కోరారు.

పాత్రికేయుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాత్రికేయులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పాత్రికేయుల అభివృద్ధి నా బాధ్యత అన్ని విధాల సహకరించడంతో పాటు రెండు సెంట్ల ఇంటి స్థలం, 15 బస్తాలు సిమెంట్, ఉచితంగా ఇసుక ఇళ్ల నిర్మాణాల వద్దకే చేర్పిస్తానని ఎమ్మెల్యే షాజహాన్ భాష హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సెక్రటరీ చంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఎమ్మెల్యే కు పూలమాలలు వేసి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయులందరూ నిరు పేదలేనని మీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకుంటానన్నారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకమని కావున మదనపల్లె అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. పాత్రికేయులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధులన్నారు. అన్ని రంగాల్లోను, అన్ని వర్గాలవారిని, చైతన్య పరుస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న పాత్రికేయులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో మదనపల్లె పరిసరాలు పెద్ద స్థాయిలో భూ కబ్జాలకు గురయ్యాయన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చుకున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇంకొకరు కబ్జా చేయాలంటే భయపడే విధంగా చేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించడమే తన ధ్యేయ మన్నారు. ఈ విషయం లో పాత్రికేయులు సైతం సహకరించి నిజాన్ని నిర్భయంగా ప్రచురించాలని కోరారు. నియోజక వర్గంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరి సమస్యలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్ర, రమేష్, సీనియర్ పాత్రికే యులు శ్రీనివాసులు, శివారెడ్డి, శ్రీనివాసగౌడ్, బాలనాగు, శివప్రసాద్, గోపాల్, సీతారామ్, కిరణ్ పాల్గొన్నారు.

పేద మహిళ కుటుంబ పోషణకు సహకారం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మనతో పాటు మన చూట్టూ ఉన్న వారు బతకాలనే ఆలోచన గొప్పదని, పేదలకు సహకారం అందిస్తున్న కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎ.ఆర్.సురేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని వన్ టౌన్ ఎస్ఐ హరిహరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె టౌన్ కోటబడి వద్ద నివాసమున్న నిరుపేద మహిళ ఈశ్వరమ్మ జీవనభృతి కోసం చిన్నపాటి చిల్లర దుకాణం ఏర్పాటు చేయించిన సురేష్‌ను ఎస్ఐ హరిహర ప్రసాద్, టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి, లెక్చరర్ శ్రీనివాసులు, కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఎస్ఐ, సురేష్ మాస్టర్, కరాటే విద్యార్థి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి నిరుపేద మహిళ చిల్లర దుకాణాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన పి.ఈశ్వరమ్మ జీవనోపాధి కోసం సురేష్ చేయూత నివ్వడం గొప్ప విషయని కితాబిచ్చారు. తనకు ఉన్నంతలో పేదల అభ్యున్నతికి పాటుపడే సేవా దృక్పథం కలిగిన డాక్టర్ ఎఆర్.సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆనంతరం సురేష్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం ద్వారానే సంతృప్తి ఉంటుందని సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి ఎం.మణిసాయి, ఇన్‌స్పెక్టర్ టి.మహేశ్వర్, మిస్బా, బ్లాక్ బెల్ట్ ముజీబ్, కరాటే శిక్షకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిల్లర దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ హరిహరప్రసాద్

జెసిబితో కంపచెట్లను తొలగింపు చేస్తున్న ముక్కా రూపానందరెడ్డి

జాతీయ రహదారిపై కంప చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-పుల్లంపేట

కడప-చెన్నై జాతీయ రహదారిపై రెడ్డిపల్లెచెరువు కట్ట మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించిన రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆదివారం వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను జెసిబి ద్వారా తొలగించడం జరిగింది. కంపచెట్ల తొలగింపు పట్ల వాహనదారులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలకు వెళ్లే రహదారుల్లో కూడా కంపచెట్ల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయనిపల్లె రోడ్లలో కూడా కంపచెట్లను తొలగిస్తే బాగుంటుందని కొందరు ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తిరుపాల్, వెంకటసుబ్బయ్య, దేవరకొండ నరసింహులు, నారాయణ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించాలని మాట్లాడుతున్న మహిళలు

శ్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-రామాపురం

శ్మశానానికి స్థలాన్ని కేటాయించాలని మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురానికి దళితులు పేర్కొన్నారు. తమ గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన స్థలం లేక వంకల్లో వాగుల్లో చెరువుల్లో కుంటల్లో వేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామానికి చెందిన మహిళలు నాగరత్న, అమరావతి, గంగోజమ్మ, నాగరతమ్మ, నాగమ్మ, రామలక్ష్మమ్మ, రవణమ్మ రామా నుజులు, చిన్నప్ప, లక్ష్మమ్మ, భూషణమ్మలు తమ గ్రామానికి శ్మశాన స్థలాన్ని అధికారులు చూపించాలని కోరారు. గ్రామంలోని రోడ్డు పక్కన ఉన్న అరకొర శ్మశాన స్థలంలో అంత్యక్రియలు జరుపుకుంటు న్నామని తెలిపారు. శ్మశానాన్ని పక్కన మూడు ఎకరాలు బంజరు భూమి ఉందని, ఆ భూమిని అదే గ్రామానికి చెందిన నాయకులు భూమి ఆక్రమించుకున్నారని అన్నారు. గ్రామానికి శ్మశాన స్థలం ఏర్పాటు చేయాలని గతంలో ఎన్ని మార్లు అధికారులకు విన్నవించిన మా గోడు పట్టించుకోలేదని వాపోయారు. గోపగుడిపల్లి గ్రామ సర్వేనెంబర్‌లో 775 ప్రభుత్వ భూమి రెండు మూడు ఎకరాలు ఉందని గ్రామ స్మశానానికి సంబంధించి ఒక ఎకరా భూమిని కేటాయించాలని కోరారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమ గ్రామానికి శ్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

భోజనం వడ్డిస్తున్న ఎఎస్ఐ వెంకటస్వామి

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్రవేసిన ములకలచెరువు మాజీ సిఐ రుషికేశవ 3వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఆదివారం పిటిఎం బస్టాండ్ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సిఐ రుషికేశవ ఎంతో నిబద్ధతతో పనిచేశారన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం ఆయన నిరంతరం కష్టపడి పనిచేసే వారన్నారు. ఆయన సిఐగా పని చేసినన్ని రోజులు ములకలచెరువు సర్కిల్ పరిధిలో నేరాలు గణనీయంగా తగాయని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం అన్నదానం చేయడం గొప్పగా ఉందన్నారు. మిగిలిన భోజనాన్ని పట్టణంలోని పోలీసు స్టేషన్ సమీపంలో గుడారాలు వేసుకొని నివసిస్తున్న వారికి ఎఎస్ఐ బొజ్జనాయక్ చేతుల మీదుగా అందజేసి వారి ఆకలిని తీర్చారు. కార్యక్రమంలో ఎస్ఐ బొజ్జ నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు గౌడ్, కానిస్టేబుల్ శేఖర, యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పీలేరులో రైతు బజార్ ఏర్పాటు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో రైతు బజారు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోదేషావలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీలేరులో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ అర్హతలున్న పీలేరులో ఇంత వరకు రైతు బజారు లేకపోవడం అటు రైతులు, వ్యాపారులు, ఇటు సామాన్య ప్రజలకు నష్టదాయకమని అన్నారు. రైతులకు నాణ్యమైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి వారికి మంచి ధరలు లభించేలా చూడడంలో రైతు బజార్లు ఉపయోగపడతాయన్నారు. పట్టణంలో రైతు బజారు ఏర్పాటు చేసేందుకు స్థానిక వెలుగు కార్యాలయం వద్ద స్థల సేకరణ జరిపినప్పటికీ నిర్మాణానికి గత ప్రభుత్వం చొరవ చూపలేదన్నారు. ఇప్పటికైనా దానిని నిర్మిస్తే ఈ ప్రాంత రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రైతు బజార్ లేకపోవడం వల్ల ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రాయితీ సన్న బియ్యం, కంది పప్పును ప్రజలు అందుకోలేకపోయారని ఆయన వాపోయారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాల్మీకిపురం ఎస్ఐ నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులు, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ట్యాక్స్ తదితర వాటిని తమ వద్ద ఉంచుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి చేస్తే వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారన్నారు. ఆటో డ్రైవర్లు ఓవర్ స్పీడు, ఓవర్ లోడు లేకుండా యూనిఫారం ధరించి వాహనాలు నడపాలన్నారు.

సర్పంచ్ భర్త మృతికి నాయకుల నివాళి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ భూమా గంగులమ్మ భర్త రవణప్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్‌పిటిసి చింతల శివానంద రెడ్డి, ఉపసర్పంచ్ బిడ్డల కేశవ రెడ్డిలు సర్పంచ్ గంగులమ్మ స్వగృహానికి చేరుకొని, రవణప్ప మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి ఫోన్ ద్వారా సర్పంచ్ గంగులమ్మను పరామర్శించి, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చింతల ఆనందరెడ్డి ఉన్నారు.

'గురుకులం'లో సమస్యలపై తల్లిదండ్రుల ఏకరువు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులంలో రెండవ ఆదివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో సమస్యలపై ఏకరువు పెట్టారు. పాఠశాలలో చాలా రోజుల నుంచి నీటి శుద్ధి యంత్రం పనిచేయడం లేదని మరమ్మతులు చేయించాలని అన్నారు. విద్యార్థిని తండ్రి రమణ మాట్లాడుతూ తన కుమార్తె గురుకులంలో ఫ్లోరైడ్ కలిసిన నీరు తాగి గొంతు కింద గడ్డలు వచ్చాయని నీటిసమస్య లేకుండా చూడాలని విన్నవించారు. పాఠశాల చుట్టూ పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలు, వర్షపు నీరు నిలువ ఉండడంతో విష పురుగులు సంచరించడంతో పాటు దోమలు ఎక్కువగా ఉన్నాయని చర్యలు తీసుకోవాలని కోరారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవతరగతిలో 18 మంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడం పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ప్రిన్సిపల్ కు విజయ కు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల మార్కుల పురోగతి సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఇవ్వడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు విద్యా పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తల్లిదండ్రులు సూచించారు. తల్లిదండ్రులు సమావేశంలో సూచించే సమస్యలు మినిట్స్ నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ తమ సిబ్బందితో సమావేశం అయిన తర్వాత తల్లిదండ్రులతో సంతకాలు తీసుకున్నారు. ప్రహరీ కొంత భాగం కూలిపోవడంతో త్వరగా నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.పరిమళ, ఎ.లక్ష్మీదేవి హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, జూనియర్ లెక్చరర్, గెస్ట్ టీచర్లు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విజయ

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ప్రజాశక్తి-పీలేరు

పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పీలేరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సిఇఒ సీతారామ నాయుడు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయం సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు అనుభవజ్ఞులైన ప్రత్యేక వైద్యుల చేత రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 130 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో 50 మందికి ఉచిత మందులు, 38 మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. 40మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎఒ కృష్ణగల్లా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దూరం

ప్రజాశక్తి-కలికిరి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఫతేగడ, మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని పరిసరా, మురుగునీటి కాలువలు పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. మురుగు నీటి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి దోమలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని గ్రామాల్లో సంబంధిత సర్పంచ్‌ల సహకారంతో పరిసరాలు, మురుగు నీటి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఫ్రైడే ని డ్రైడేగా పాటించాలని, దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డిరామ్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

కాలువను శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ రెడ్డిరామ్

విద్యార్థులు అపూర్వ కలయిక

రాజంపేట అర్బన్ : ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని వెలిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల పూరవ విద్యార్థులు 2003-2004 సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల లో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యను భోదించిన ఉపాధ్యాయులు కు పూలమాలాలు వేచి, పట్టు శాలవాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుబ్బారాయుడు, కిరణ్, భాస్కర్, మాదవి,మదన్ మోహన్,విజయలక్ష్మి, రుక్మిణి, విద్యార్థులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు, అమరనాథ్ రెడ్డి,రెడ్డి ప్రసాద్, ఖాదర్‌వల్లి, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :**మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1990 -1991 లో 10వ తరగతి విద్యను అభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మొదటగా జోతి ప్రజ్వలన గావించి ఇటీవల మృతి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శంకరయ్య చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, తాళ్లపాక మురళి మోహన్ రెడ్డి, నక్క వెంకట నాగేంద్ర, సోమే సుల వీర నాగరాజు, కాటంశెట్టి శ్రీనివాసులు, వొమ్మి చంద్ర, దయనంద్, నాగూర్ చంగయ్య, డాక్టర్ సురేష్, కత్తి వేంకటేష్, ఆవుల రమేష్, గుణిపూటి సుబ్రహ్మణ్యం, సనిశెట్టి వెంకటేశ్వర్లు, నర్రెడ్డి నాగేశ్వరరెడ్డి చంద్రకళ, మంజుల, సత్యవతి, ఉమాదేవి, సంధ్యారాణి, విజయలక్ష్మి, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

పశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే

పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పశు సంరక్షణ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని చిప్పిలిలో ఆదివారం టిడిపి నాయకులు బీదం హరినాథ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పశుగ్రాస వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమపై ఎక్కువమంది రైతులు ఆధారపడి జీవిస్తుండడంతో పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పాడి రైతులకు సబ్సిడీ రుణాలు అందిస్తామని తెలిపారు. అనంతరం బీదం గురునాథ్‌యాదవ్ మాట్లాడుతూ చిప్పిలి పశువైద్య శిబిరానికి పెద్దఎత్తున పాడిరైతులు తరలివచ్చి తమ ఆవులకు వైద్యం చేయించుకున్నారని తెలిపారు. పశువైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంద్రాయుడు, చంద్రప్ప, వెంకటరమణ, నయాజ్, ఖాదర్, బావాజాన్, బండి అమర, కిరణ్, జయప్రకాష్, వాసు, నాగూర్ వల్లి పాల్గొన్నారు.

కువైట్‌లో చింతపర్తి వాసి అవస్థలు

- సొంత గ్రామానికి రప్పించాలని వేడుకోలు
- సహాయం చేయాలని కుమార్తెలు కన్నీటిపర్యంతం
- స్పందించిన మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

బతుకుదెరవు కోసం కువైట్‌కు వెళ్లిన ఆంధ్ర వాసికి అవస్థలు తప్పలేదు. నాలుగు డబ్బులు సంపాదించుకోవాలనే ఆశతో ఇక్కడ అప్పులు చేసి.. కువైట్‌కు వెళ్లి అక్కడ పడరాని పాట్లు పడుతున్నారు. చిత్తూరు జిల్లా కల్లూరుకు చెందిన రామచంద్రరావ్ కుమారుడు శివ అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతలవారిపల్లి పంచాయతీ బోయపల్లికి చెందిన శంకరమ్మకు 18 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బ్రతుకు దెరవు కోసం ఇదే మండలం చింతపర్తిలో అద్దెకు ఇళ్లు తీసుకొని, కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇద్దరు కుమార్తెలు కావడంతో చదువుకు, పెళ్లిళ్లకు డబ్బులు సంపాధించాలనే ఉద్దేశంతో అప్పులు చేసి నెలక్రితమే ఓ ఏజెంటు ద్వారా కువైట్‌కు వెళ్లాడు. అక్కడు ఎడారుల్లో జనసంచారం లేని ప్రాంతంలో శివ నిర్జీవ స్థితిలో గొర్రెలు, పావురాలు, బాతులు మేపడానికి బాధితుడిని పెట్టారని సోషల్ మీడియా ద్వారా బాధితుడు శివ వీడియో పంపాడు. తనను ఎడారిలో ఒంటరిగా వదిలేశారని, తనకు తిండి, నీరు కూడా అందడం లేదని కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ క్రమంలో తనను స్వగ్రామానికి రప్పించాలని తన భార్య శంకరమ్మ, ఏజెంటుకు ఫోన్ ద్వారా తెలియజేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే కువైట్‌కు వెళ్లేందుకు అప్పులు చేసి పంపామని, తిరిగి రప్పించేందుకు తమ దగ్గర డబ్బులు లేవని కుటుంబ సభ్యులు ఏజెంటుకు తెలపడంతో, ఏజెంటు నాకు సంబంధం లేదని, డబ్బులు ఇస్తేనే రప్పిస్తానని చెప్పడంతో భార్య, పిల్లలు ఏమి చేయలేని పరిస్థితిలో దీనస్థితిలో ఉన్నారు. తన భర్త శివను స్వగ్రామానికి తీసుకురాకుంటే తాను అక్కడే ఆత్మహత్య చేసుకుంటానని, తనను స్వగ్రామానికి తీసుకెళ్లాలని బాధితుడు కోరాడు. ఈ వీడియో పోస్టు చూసిన రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి, బాధితుడు శివ ఇండియాకు వచ్చేలా చర్యలు చేపట్టాలని భారత్ విదేశాంగశాఖను కోరినట్లు సమాచారం. బాధితుడు శివకు ఒక భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు మైనర్లు కావడంతో ఒకరిని చదివిస్తూ, మరో అమ్మాయిని కూలీ పనులకు పంపుతున్నాడు. దీంతో భార్య, పెద్ద కుమార్తె కూలి పనులకు వెళ్తు జీవనం కొనసాగిస్తున్నారు.

కుటుంబ సభ్యులతో శివ(ఫైల్ ఫొటో)

మా నాన్నను ఇండియాకు రప్పించాలి

మా నాన్న పేరు శివ, కువైట్‌లో ఎడారిలో ఉన్నాడు. మా నాన్నకు సహాయం చేస్తే మా నాన్న ఇండియాకు వస్తాడు. దయ చేసి అందరూ సహాయం చేసి మా నాన్నను ఇండియాకు రప్పించండి

- వనిత, బాధితుడి చిన్న కుమార్తె,

ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న గడికోట మోహన్‌రెడ్డి

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-రామాపురం

ఉద్యోగస్తులకు ఉద్యోగం విరమణ సర్వ సాధారణమని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు మండలంలోని సుద్దమళ్ళ గ్రామం, బయ్యారెడ్డిగారిపల్లెకు చెందిన ప్రధానోపాధ్యాయుడు గడికోట బాలకృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగంలో చేరిన రోజే తెలుస్తుందని ప్రతి ఉద్యోగికి జీవితంలోని ఉద్యోగ విరమణ, ఉద్యోగంలో చేరిన నాడు తమ జీవితంలో ఒక మైలురాళ్లుగా నిలిచిపోతాయన్నారు. ఉపాధ్యాయులు తమ జీవి తంలో కుటుంబ సభ్యులతో కంటే ఎక్కువ సమయం విద్యార్థులతో గడిపి వారి అభ్యున్నతికి దోహద పడతారని అన్నారు. సమాజంలో మంచి పౌరులుగా, నాయకులుగా కావాలన్నా ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంటుందని అన్నారు. బాలకృష్ణరెడ్డి తన సర్వీస్‌లో ఎక్కడ పని చేసినా పిల్లలతో వారి తల్లి దండ్రులతో మమేకమై ఉండేవారన్నారు. పదవీ విరమణ పొందినవారు తమ శేష జీవితాన్ని తోటపని, గోల్ఫింగ్, ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించడం లేదా వారి కుటుంబాలతో ఎక్కువ సమయం గడపడం వంటి అభిరుచులను స్వీకరించడం ద్వారా వారు ఎల్లప్పుడూ కోరుకునే జీవితాన్ని ఆస్వాదిం చాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, చలా మరెడ్డి, యోగంజిల్ రెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

గ్రామాభివృద్ధికి కృషి :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండలం పరిధిలోని అత్తిరాల అరుంధతివాడ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో జరుగుతున్న మాతమ్మ జాతర ఉత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు గజమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో పర్యటించిన ఆయనకు ప్రజలు పలు సమస్యలు విన్నవించగా త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, స్థానిక నాయకులు రోహిత్‌నాయుడు, శివానాయుడు, చంద్రశేఖర్, తాళ్లపాక శ్రీనివాసులు, తాళ్లపాక సుబ్బరాయుడు, పెంచలయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

హిందీ టెట్, డిఎస్‌సిపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రేమ్ చంద్ హిందీ భవన్ సొసైటీ ఆధ్వర్యంలో హిందీ టెట్, డిఎస్‌సి పై ఉచిత అవగాహన సదస్సును ఈనెల 21న ఆదివారం స్థానిక భారతీయ విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు నిపుణులచే అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు.టెట్, డిఎస్‌సి అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. పూర్తి వివరములకు 630370 1314 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా శక్తిమాత మహోత్సవం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీలో వెలసిన శ్రీ శక్తిమాత అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం కాలనీ వాసులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, తోమాలసేవ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు దీలుబోణాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి శక్తిమాత అమ్మవారు కాలనీ పురవీధుల్లో విహరించి, భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మానవసేవలో పాల్గొని మాధవులుగా వెలుగొందాలని, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, విశ్రాంత ఎంఇఒ మస్తాన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల ప్రిన్సిపల్ పాలా నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటికే రాష్ట్రంలోని లక్షలాది మందికి సేవా కార్యక్రమాలు అందుతున్నాయన్నారు. వివిధ రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ అదృష్టమన్నారు. డాక్టర్ రఫిక్ పాషా మాట్లాడుతూ విద్యార్థులకు సేవా దృక్పథంపై అవగాహన కల్పించడం, వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో మొక్కలు నాటడం, అనాథలకు, మతి స్థిమితం లేని వారికి ఆసరా కల్పించడం, అనాథ శరణాలయాల్లో చేర్పించడం, అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేయడం చాలా గొప్ప విషయమన్నారు. కడప రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు శివశంకర్‌రెడ్డి, జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషా, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సీనియర్ సభ్యులు ధనిరెడ్డి ఓబులరెడ్డి, మాధవ గోపాల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పల్లా తిరుపతయ్య, మల్లెంకొండు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, ఎం.శివగణపతి, ఈశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పేకాట ఆడుతున్న ఐదుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు తాలూకా సిఐ శేఖర్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, కోట వారిపల్లి తండాలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 13,500 నగదును సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

రైలు కింద పడ్డ వ్యక్తి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని బురకాయలకోట వద్ద శనివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ లభించినట్లు ఆదివారం కదిరి రైల్వే ఎస్ఐ రహీం తెలిపారు. మృతుడు బి.కొత్తకోట నందిశెట్టి వీధిలో నివాసముండే టైలర్ శివయ్య(48)గా గుర్తించామన్నారు. తన ఒక్కగా నొక్క కూతురు సుస్మిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో జీర్ణించుకోలేక బురకాయల కోట రైల్వే స్టేషన్ వద్దకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.